జానకి వయసుతో పాటు యింట్లో ఖర్చుకూడా పెరిగింది. ఊళ్ళోకి వచ్చిన ప్రతి మంచి గుడ్డా కొని ముందు కూతురికి కుట్టించేది శాంతమ్మ.

ఊళ్ళోకి రామశాస్త్రిగారొచ్చి సంస్కృతం బడి పెడితే మాధవయ్య జానక్కి సంస్కృతం చెప్పించాడు.

సంవత్సరం తిరక్కముందే సంగీతం మాస్టరు చలపతి వూళ్ళోకి వచ్చాడు. సంగీతం మాస్టర్ని ఇంటికి పిలిపించి జానక్కి సంగీతం చెప్పించింది తల్లి.

ఇలా జానక్కి ఏ చదువూ పూర్తిగా వంటపట్టక పోయినా శాంతమ్మకి కూతుర్ని వూళ్ళో ఆడపిల్ల లందరి కన్నా ముందు నిల్చోపెట్టిందన్న ఘనత దక్కింది.

.... .... .... ....

చూస్తుండగానే యిట్టే కాలం దొర్లిపోయింది.

జానక్కి పద్దానుగో సంవత్సరం వచ్చింది. పచ్చటి శరీరచ్ఛాయ, కోల మొహం, వెలుగులు చిందే విశాల మైన కళ్ళూ, తుమ్మెద బారుల్లా నల్లని నొక్కుల జుత్తూ, పోసరేఖలను పొదివి పట్టుకున్నట్లుండే ఆ పెదవులూ, యవ్వనపు మిసమిసల్ని మెరిపించే ఆ చెక్కిళ్ళూ, వయ్యారాన్ని వలకపోసే ఆ నడకా....నిజంగా ఒక్క మాటలో చెప్పాలంటే జానకి ప్రబంధ నాయకిలా వుండేది.

మాధవయ్య కూతురు పెండ్లి ప్రయత్నాలు చెయ్యసాగాడు. మంచి సంబంధంకోసం గాలింపు మొదలు పెట్టాడు.

జానకి కూతురు తప్పటడుగు లేస్తూ, పడుతూ లేస్తూ నించోటం మొదలుపెట్టింది.

వెంకట్రావు ఎప్పుడూ ఆ కూతుర్ని భుజంమీద నుంచి దించేవాడు కాదు. ఆ కూతురుమీదే అన్ని ఆశలు మమకారాలు పెట్టుకున్నట్లుండేవాడు.

"మా పార్వతిని బాగా చదివించి డాక్టరమ్మను చేస్తాను" అంటూ కూతుర్ని చాతీపైన దొర్లించుకునేవాడు.

ఇది వింటున్న జానకి ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ మురిసిపోయేది.

వెంకట్రావు ఆరోగ్యం క్షీణించటం మొదలు పెట్టింది. చిక్కి శల్యమై పోతున్నాడు. అప్పుడప్పుడు రాత్రిళ్ళు కళ్లుకళ్లున దగ్గుకూడా వస్తోంది.

"ఏమండీ! అలా చూస్తూ ఊరుకుంటే ఎలా? ఎవరికైనా మంచి డాక్టరుకు చూపించకూడదూ?" అన్నది భర్తతో జానకమ్మ.

వెంకట్రావును పరీక్షచేసి డాక్టరు ఎక్స్-రే తీయాలన్నాడు: "ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. వ్యాధి చాలా ముదిరిపోయింది. ఆరు నెల్లపాటు విశ్రాంతి తీసుకోవాలి."

ఆదుర్దాగా వెంకట్రావు డాక్టరు కళ్ళల్లోకి చూశాడు. డాక్టరు క్షయవ్యాధి అని నిర్ధారణ చేసి చెప్పాడు.

జానకి కాళ్లకింద భూమి కదలుతున్న ట్లయింది. భర్తను కౌగలించుకొని భోరున పడ్చింది. వెంకట్రావు కుమిలికుమిలి ఏడ్చాడు.

జానకి తండ్రికి వుత్తరం రాసింది.

"మీ అల్లుడికి.........ఏం రాయమంటారు. చేతుల్లు వణుకుతున్నాయి నాన్నా!! అమ్మను తీసుకొని వో సారి రండి;"

మూడో రోజుకల్లా మాధవయ్య భార్యతో సహా విశాఖపట్నం వచ్చాడు ఆదుర్దాగా.

అల్లుడు వ్యాధి విషయం విని మాధవయ్య స్తంభించి పోయాడు. శాంతమ్మ కూతుర్ని కావలించుకొని పెద్ద పెట్టున పడ్చింది.

అప్పటికే వెంకట్రావు తరఫు బలగమంతా వచ్చి దిగారు. జానకి పెద్దన్న సుబ్బారాయుడు వచ్చి చెల్లెల్ని పలకరించి వెళ్ళాడు.

చిన్నన్న సత్యం అంటే జానకికి అమిత ప్రేమ. సత్యమూ జానకంటే అలానే వుండేవాడు. అతనికి వుత్తరం రాయాలంటే అతని జాడే తెలియదు. చదువు మానేసి రాజకీయాల్లో తిరుగుతున్నాడని తెలిసింది.

వెంకట్రావుకు జబ్బు చేసిం తర్వాత మూడు నెలల్లో మందులకూ, మాకులకూ, డాక్టర్లకూ, ఇంట్లో

తెల్లారి జానకమ్మ గుడ్డలు సర్దుకుని ప్రయాణమైంది, "ఇప్పుడెక్కడికమ్మా నీ ప్రయాణం? అసలు ఎందుకే వెళ్ళటం?" అన్నది పార్వతి.

"కాదులేమ్మా! వెళతాను!" కళ్ళవెంట నీరుతిరిగినయ్ జానక్కి.

"అసలు సంగతేమిటే అమ్మా?" అన్నది పార్వతి ఆదుర్దాగా.

జానకమ్మకొచ్చే కష్టం ఒకరికి చెప్పేదా? అందులోనూ కూతురికి ఏమని చెబుతుంది?

"అమ్మా నీవెళితే నేనూ వస్తాను. నువ్వు లేకపోతే ఒక్క క్షణం ఇక్కడుండను. పెంకిగా జాలిగా అన్నది పార్వతి.

గుడ్డలమూట లోపల పెట్టింది జానకమ్మ. తన కూతురు కాపురం బాగుంటే చాలు. తను ఎన్ని బాధ లయినా సహిస్తుంది.

జానకమ్మకు అల్లుడింట్లో యమలోకపు తెరలు లేచినయ్!

"నా సొమ్ము తినేసరికి నీకూ్కడా ఒళ్లు బలిసిందే" అన్నాడు భద్రయ్య కుక్కను కాలితో తన్నుతూ, జానకమ్మను వోరగా చూసి.

కుక్కమీద పిల్లిమీద పెట్టి ఎత్తిపొడుపు మాటలు జానకమ్మను ఏరోజూ అంటూనే వున్నాడు. ఆమె అన్నీ భరించి తలవంచుకొని తిరుగుతూనే వుంది.

ఒకరోజు పట్టి పుణ్యానికి పార్వతిని కొట్టాడు భద్రయ్య. ఆకోపం అంతా తనమీదనే అని జానకమ్మకూ తెలుసు. అయినా ఏం చేయగలదు?

జానకమ్మ పని అడకత్తెరలోని పోకచెక్కలా అయింది. ఒకవైపు కూతురి సంసారం, మరోవైపు తన శీలం.

పార్వతికి మొగుడంటే ఇష్టమో అయిష్టమో ఏదీ ఉన్నట్లు తోచదు. డబ్బు దొరికినంతవరకూ చీరలు కొనడం. చెత్తరకం పుస్తకాలన్నీ కొని చదవటం మినహా యితర ప్రపంచంతో సంబంధం వున్నట్లే కన్పించదు.

సెప్టెంబరు సెలవలకు సూర్యనారాయణ ఇంటికి వచ్చాడు. అతడొచ్చాక జానకమ్మకు కొంత మనశ్శాంతి కలిగినట్లయింది. భద్రయ్య పోరు తగ్గింది. కొడుకువచ్చిన దగ్గర్నుంచీ యిన్ని మెతుకులు నోట్లో వేసుకొని పొలం పోయి రాత్రికిగాని యింటికి వచ్చేవాడు కాడు. సూర్య నారాయణ తనంటే ఎంతో గౌరవం చూపుతాడు.

కాని ఒకరోజున—

ఓరవాకిలిగా వేసియున్న తలుపు తోసుకొని జానకమ్మ కూతురు గదిలోకి చూసింది.

జానకమ్మ తన కళ్ళను తానే నమ్మలేకపోయింది! కాళ్ళకింద భూమి కదలిపోయింది!! తనేం చూస్తోంది?

